ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 27.3 | కనిష్ఠం 23.2



ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
శుక్రవారం 15 ఆగస్టు 2025

సహకార సంఘాల పదవీకాలం మరో 6 నెలలు

- యథావిధిగా రెండోసారి పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ
- సొసైటీ చైర్మన్, డైరెక్టర్లకు పర్సన్ ఇన్‌చార్జీలుగా బాధ్యతలు
- స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ నిర్ణయం
- 14 ఫిబ్రవరి 2026తో ముగియనున్న పదవీ కాలం గడువు
- హర్షం వ్యక్తం చేస్తున్న పీఏసీఎస్, డీసీసీబీ పాలక వర్గాలు



జిల్లా కేంద్రంలోని డీసీసీబీ బ్యాంకు కార్యాలయం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్), డీసీసీబీ పాలక వర్గాల పదవీకాలాన్ని రెండోసారి పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 14 ఆగస్టు 2025తో సహకార సంఘాల పదవీకాలం ముగియడంతో సహకార సంఘాల చైర్మన్‌ల అభ్యర్థన మేరకు ప్రభుత్వం సహకార సంఘాల పదవీకాలాన్ని మరో ఆరు మాసాలు పొడిగిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఇన్నాళ్లూ సహకార సంఘాల పదవులపై నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 77 సహకార సంఘాలు ఉండగా.. వీటి పరిధిలో వెయ్యి మందికి పైగా డైరెక్టర్లు కొనసాగుతున్నారు.

ఆదిలాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం సహకార సంఘాలు, డీసీసీబీ పాలక వర్గాల చైర్మన్లు, డైరెక్టర్లు పర్సన్ ఇన్‌చార్జీలుగా మరో ఆరుమాసాల పాటు కొనసాగనున్నారు. దీంతో ఈ పాలక వర్గాల పదవీ కాలం ఆరేళ్లు పూర్తవుతుంది. ముందు నుంచి సహకార సంఘాల్లో పర్సన్ ఇన్‌చార్జీ కమిటీలను వేస్తూ పదవీ కాలాన్ని పొడిగించడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో డీసీసీబీ చైర్మన్‌గా పని చేసిన రాంకిషన్‌రెడ్డి హయాంలో తొమ్మిదేళ్ల పాటు పాలక వర్గాలు కొనసాగాయి. అలాగే ముడుపుదామోదర్‌రెడ్డి మొదటిసారి ఎన్నికైన సమయంలో ఎనిమిదేళ్లు, రెండోసారి ఏడేళ్లు డీసీసీబీ చైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుత డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి మరో ఆరుమాసాల పాటు చైర్మన్‌గా కొనసాగనున్నారు. పదవీ కాలం పొడిగింపుతో యధావిధిగానే అన్ని సొసైటీల చైర్మన్లకు చెక్ పవర్, ఇతర అధికారాలు ఉంటాయి. కానీ అన్ని రకాల అధికారాలను కలిగి ఉన్న డీసీసీబీ చైర్మన్‌కు మాత్రం చెక్‌పవర్ ఉండదు.

స్థానిక ఎన్నికలే టార్గెట్

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని మరో ఆరు మాసాల పాటు పొడిగించిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. త్వరలో జరగబోయే లోకల్‌బాడీ ఎన్నికలే టార్గెట్‌గా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే రెండోసారి సహకార సంఘాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. గ్రామ స్థాయిలో సొసైటీ చైర్మన్, డైరెక్టర్లకు మంచి పలుకుబడి ఉండడంతో మెజార్టీ స్థానాలను గెలిచే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. కొన్ని గ్రామాల్లోనైతే సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లే నేరుగా స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచే అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితులతో ప్రభుత్వం సహకార సంఘాల పదవీ కాలం పొడిగింపునకే మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నికైన చైర్మన్లు, డైరెక్టర్లంతా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు.

ఆశావహ నేతలకు మళ్లీ నిరాశ

సహకార సంఘాల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న ఆశావహ నేతలకు మళ్లీ నిరాశే మిగిలింది. ప్రభుత్వం మళ్లీ పదవీ కాలాన్ని పొడిగించడంతో మరో ఆరుమాసాల పాటు ఎన్నికల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సహకార సంఘాల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కొంత మంది ఆశావహ నేతలు ఓటర్ జాబితాల్లో తమపేర్లను కూడా నమోదు చేయించుకున్నారు. చివరకు ప్రభుత్వ నిర్ణయంతో నేతల అంచనాలు తారుమారయ్యాయి. అయితే పదవీ కాలం పెంపుతో కొన్ని సొసైటీల్లో అవినీతి అక్రమాలకు అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇదివరకే కొంత మంది చైర్మన్లు, డైరెక్టర్లపై ఫిర్యాదులు వచ్చాయి. కొంతమంది సహకార సంఘాల డైరెక్టర్లతో పాటు డీసీసీబీ డైరెక్టర్లు సొసైటీల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేక పోలేదు.

డీసీసీబీని లాభాల బాటలో నడుపుతున్నాం

• అడ్డి భోజారెడ్డి (ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్)

గతంలో మాదిరిగా కాకుండా డీసీసీబీ బ్యాంకును లాభాల బాటలో నడుపుతున్నాం. రూ.700 కోట్లతో ఉన్న బ్యాంకును ప్రస్తుతం రూ.1800 కోట్ల టర్నోవర్‌కు తీసుకొచ్చాం. ప్రభుత్వం మాపై నమ్మకం ఉంచి మరోసారి పదవి కాలాన్ని పొడిగించింది. దీన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకుంటాం. రైతుల సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయ రుణాలను అందిస్తున్నాం. పదవీ కాలాన్ని పొడిగించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు.



జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

- జెండా ఆవిష్కరణకు ముస్తాబైన పోలీసు పరేడ్ మైదానం
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ
- ఉదయం 9.30గంటలకు జాతీయ పతాకావిష్కరణ

ఆదిలాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): 79వ భారతస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధంచేశారు. జిల్లాకేంద్రంలోని పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో భారీ ఏర్పాట్లను చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్‌షబ్బీర్‌ఆలీ హాజరుకానున్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా ముఖ్యఅతిథి గౌరవ వందనం, అనంతరం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంతో పాటు విద్యార్థుల ఆట పాటలు, ఉత్తమ సేవలకు ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేయనున్నారు. అలాగే సంక్షేమ ఫలాలను తెలియజేసే శకటాల ప్రదర్శనను నిర్వహించనున్నారు. పోలీసుపరేడ్‌మైదానంలో పూర్తి బందోబస్తును ఏర్పాటు చేశారు.

నిర్వహించే కార్యక్రమాలు ఇలా..

1. ఉదయం 9.25 గంటలకు ముఖ్యఅతిథిగా షబ్బీర్‌అలీ జిల్లాకు రానున్నారు.
2. 9.30గంటలకు పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ.
3. 9.45కు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై షబ్బీర్ అలీ ప్రసంగం.
4. 10గంటలకు విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు.
5. 10.45కు ఉద్యోగులకు ప్రశంస పత్రాల అందజేత.
6. 11.30కి స్టాల్స్ సందర్శన.
7. 12గంటలకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమం ముగింపు.



సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

బోథ్, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది రోగులపట్ల అమర్యాదగా ప్రవర్తించడంతోపాటు విధులకు ఎగనామం పెడుతున్నట్లు ఫిర్యాదులుతో డీఎంహెచ్‌వో ఆసుపత్రిని తనిఖీ చేశారు. జిల్లా వైద్యాధికారి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినవారిని పిలిచి ఆసుపత్రిలో విచారించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. విచారణలో తేలిన అంశాలను కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల అభివృద్ధి

- బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఆడే గజేందర్

నేరడిగొండ, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఆడే వసంత రావు, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్, బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, నాయిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆడే గజేందర్ పరామర్శ

బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ గురువారం పరామర్శించారు. వడూర్ గ్రామానికి చెందిన రాంబాగ్ల అరుణ్ కుమార్, కమ్మరి రమణ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారి నివాసాలకువెళ్లి ఇరువురి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట వర్కింగ్ ప్రెసిడెంట్ నాయిడి రవి, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులున్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండలంలోని గిరిజన గ్రామమైన మాల్లోద్ది గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. యనవెంట ఏఎంసీ ఉపాధ్యక్షుడు ఆడే వసంత్ రావ్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, రమేష్, కపిల్ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

నేరడిగొండ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత, పరిసర ప్రాంతాల్లో శుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉండొచ్చని హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్ అన్నారు. గురువారం మండలంలోని కేజీబీవీలో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు శ్రీనివాస్‌రెడ్డి, సాయన్న, ఏఎన్‌ఎం అమ్మిబాయి, ఫార్మసిస్ట్ ఓంప్రకాష్, ఆర్‌బీఎస్‌కే ఏఎన్‌ఎం సుజాత, హాస్టల్ ఏఎన్‌ఎం నాగలక్ష్మీ, ఎస్‌వో రజిత తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్‌తో భారత్ శక్తిని ప్రపంచానికి చాటాం

- ఎమ్మెల్యే పాయలశంకర్



ర్యాలీని నిర్వహిస్తున్న బీజేపీ నేతలు



సోనాలలో ర్యాలీగా వెళ్తున్న నాయకులు

ఆదిలాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌తో భారత్‌సైనిక శక్తి ఏమిటో ప్రపంచానికి తెలిసిందని ఎమ్మెల్యే పాయలశంకర్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగయాత్ర కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతానికి సూచికగా ప్రతీ గ్రామంలో తిరంగ జెండాలతో ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరంగ జెండాలను చేతపట్టుకుని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్‌చౌక్‌లో ప్రజల్లో దేశభక్తిని పెంచే విధంగా జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మనంద్, లాలామున్నా, ప్రవీణ్, వేదవ్యాస్, మటోలియా, ధోనిజ్యోతి, ముకుందరావు, మహేందర్, కృష్ణయాదవ్, మురళిధర్,దయాకర్, గణేష్, ఆదిత్య తదితరులున్నారు.

బోథ్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు సోనాల మండల కేంద్రంలో ఇంటింటా జాతీయ జెండాలను ఎగురవేసే కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు గురువారం నిర్వహించారు. గ్రామంలో విద్యార్థులు, గ్రామస్తులు కలిసి జాతీయ జెండాలను చేతపట్టుకుని ఇంటింటికీ తిరుగుతూ జాతీయ జెండాలను కట్టారు. కార్యక్రమంలో సోనాల మండల జడ్పీటీసీ ప్రబారిరమణ, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తాటిపెల్లి రాజు, బీజేపీ మండల కన్వీనర్ బోరే రవీందర్, సీనియర్ నాయకులు సుభాష్, సూర్యతో పాటు మురళి, రంజిత్, గులాబ్ సింగ్, గోపాల్, హరీష్, పోతన్న, రమేష్, మానాల శేఖర్, శ్రీకాంత్, అశోక్, విశాల్, సచిన్, పవన్, గులాబ్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కలెక్టర్, ఎస్పీ, బెటాలియన్ కమాండెంట్

మామిడి మద్‌బన్‌లో వనమహోత్సవం

- మొక్కలు నాటిన కలెక్టర్ రాజార్షిషా

ఆదిలాబాద్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ బెటాలియన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మామిడి మద్‌బన్‌లో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ అఖిల్‌మహాజన్, బెటాలియన్ కమాండెంట్ నితికాపంత్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 600 మామిడి మొక్కలు నాటారు. అలాగే బెటాలియన్ సిబ్బందితో కలిసి అత్యవసర సమయంలో స్పందించే ఎస్డీఆర్ఎఫ్ బృందం డెమోను ప్రదర్శించింది. అనంతరం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ అంశాలపై ప్రదర్శన ఇచ్చారు.

ఆడ పిల్లలకు అండగా షీటీమ్



అవగాహన కల్పిస్తున్న షీ టీమ్ సభ్యులు

నేరడిగొండ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఆడ పిల్లలకు ఏ ఆపద వచ్చినా తాము ఎల్లవేళలా అండగా ఉంటామని షీటీమ్ బృందం సభ్యులు వాణి, ఆర్.మోహన్, మహేష్, రోహిణిలు అన్నారు. గురువారం మండలంలోని బుగ్గరాం తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడో ఒక చోట బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈవ్ టీజింగ్ జరిగితే వెంటనే షీ టీమ్ సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. ఏ సమస్య వచ్చినా తాము వెంటనే స్పందించి ఆదుకుంటామన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల గురించి వివరించి, వారి ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. బాల బాలికలు లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం నేరమన్నారు. అందుకు వారి తల్లిదండ్రులే కారణం అవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు



షబ్బీర్‌అలీని ఆహ్వానిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఆదిలా బా ద్ అ ర్బ న్,ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి):జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని పెన్‌గంగా గెస్ట్‌హౌజ్‌కు ప్రభుత్వ సలహాదారులు వచ్చిన సందర్భంగా కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత జిల్లాధికారులతో జిల్లాలో చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.

పిప్రిలో వైద్యశిబిరం

బజార్‌హత్నూర్, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పిప్రిలో గురువారం పశువైద్యులు డాక్టర్ పర్వేజ్ హైమద్ ఆధ్వర్యంలో పశువులకు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు లంపిస్కిన్ (ముద్దచర్మ వ్యాధి) వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ శిబిరంలో వెటర్నరి సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

హోల్డాన్..



- ప్రమోషన్లు రాక కండక్టర్లు, డ్రైవర్ల వేదన
- రిటైర్మెంట్ దగ్గరపడుతున్నా కనికరించని మేనేజ్మెంట్
- ఆర్టీసీలో అపాయింట్‌మెంట్ స్థాయిలోనే రిటైర్మెంట్లు

ఉట్నూర్, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో కండక్టర్లు, డ్రైవర్లు పనిచేస్తున్న ఉద్యోగుల పదవీకాలం దగ్గర పడుతున్నా ప్రమోషన్లు రాక ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో 150 మంది కండక్టర్లు, డ్రైవర్లకు ప్రమోషన్లు కల్పించాలని ప్రతిపాదించారు. అయితే వాటిలో 100 మందికి పదోన్నతులు ఇవ్వాలని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశించారు. గతంలో ఉన్న అధికారులు 75 మంది కండక్టర్లు, డ్రైవర్లకు మాత్రమే పదోన్నతులు కల్పించగా మిగతా వారికి నెలలు గడుస్తున్నా ప్రమోషన్లు ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలో ఆదిలాబాద్, ఉట్నూర్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, భైంసా ఆరు డిపోలు ఉన్నాయి. వందలాది మంది కండక్టర్లు, డ్రైవర్లు విధులు నిర్వహిస్తున్నారు. 25 నుంచి 30 ఏళ్ల పాటు బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగులు పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నారు. పదోన్నతులు లభించక చాలామంది అదేస్థాయిలో రిటైరవుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ ఏరియా కావడంతో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లతో ఎక్కువమంది పదోన్నతులు పొందే అవకాశం ఉందని ఉద్యోగులు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతులు కొందరికి లభిస్తుండగా, ఓసీ, బీసీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదోన్నతులు రాక నిరాశకు గురవుతున్నారు. ఇదే అదునుగా కొంత మంది పైరవీకారులు పదోన్నతుల అర్హత ఉన్నవారిని బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. కొందరు పదోన్నతుల కోసం పైరవీకారులను ఆశ్రయించి నష్టపోతున్నారు. కండక్టర్లు, డ్రైవర్లుగా నియమితులైన వారికి సీనియారిటీకి అనుగుణంగా అసిస్టెంట్ డిపోక్లర్క్, కంట్రోలర్‌లుగా పదోన్నతులు పొందే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలోని ఆరు డిపోల్లో ప్రతీ డిపోలో 7నుంచి తొమ్మిది వరకు అసిస్టెంట్ డిపోక్లర్కుల పోస్టులు ఖాళీగా ఉన్న ట్లు ఆర్టీసీ ఉద్యోగులు పేర్కొంటున్నారు. కొన్నేళ్లుగా ఆర్టీసీ డిపోల్లో ప్రతీనెల ఇద్దరు లేక ముగ్గురు పదవీ విరమణ పొందుతున్నారు. అయినా ఈ ఖాళీలను భర్తీ చేయడంలో ఆర్టీసీ ఉన్నత అధికారులు శ్రద్ధ చూపడంలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అర్హులైన కండక్టర్లు, డ్రై వర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతున్నారు. దీనిపై ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎస్.భవాని ప్రసాద్‌ను వివరణ కోరగా కొందరికి మాత్రం ప్ర మోషన్లు ఇచ్చామని, మరికొందరికి ఇవ్వడానికి సమయం పడుతుందని పేర్కొన్నారు.

సౌరవిద్యుత్తు ఉత్పత్తికి అనువైన పాఠశాలల గుర్తింపు

బోథ్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయాల పైన సౌర విద్యుత్ ఉత్పత్తికి అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే గురువారం ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ భవనాలతో పాటు పాఠశాల భవనాలను పరిశీలించడం జరిగింది. అందులో భాగంగానే భవనాల కొలతలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహమ్మద్ హుస్సేన్, ఎంపీఓ అఖిల్ కుమార్, ఈసీ మధుకర్, ఎఫ్ఏ రాజశేఖర్, బిల్ కలెక్టర్ మణి, పహీంలు పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన కలిగించాలి

బోథ్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని యూటర్న్ పాఠశాలలో ధనూర్ గ్రామానికి చెందిన ఆశిక్ అలీ జన్మదినం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అల్లం సాయి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన రోజున వృధా ఖర్చులు చేయకుండా పర్యావరణ పరిరక్షణకై ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి షేక్ అలీతో పాటు విద్యావంతులు పాల్గొన్నారు.

నూతన గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి

బజార్‌హత్నూర్ ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కొనసాగుతున్న గ్రంథాలయ భవనానికి స్వంత భవనం లేక పాఠకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నూతన గ్రంథాలయం ఏర్పాటుకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్యకు గురువారం నిరుద్యోగ్యులు, యువకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వంత భవనం లేక గ్రంథాలయం ఇరుకు గదుల్లో కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ భవనం కూడా శిథిలావస్థకు చేరుకుందని సరైన సదుపాయాలు లేక మండలంలోని పాఠకులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు నడుమ చదువుకోవాల్సిన దుస్థితి ఉందన్నారు. నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా విన్నవించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం చైర్మన్ కు శాలువాతో సన్మానించారు. వారితో విద్యార్థులు నిరుద్యోగులు ఉన్నారు.

ఆవాస్‌యోజన ఇళ్లకు భూమిపూజ

జైనథ్, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రధానమంత్రి అవాస్‌యోజన కింద మంజూరు అయిన ఇండ్ల నిర్మాణానికి గురువారం అధికారులు నాయకులు భూమిపూజ నిర్వహించి మంజూరు పత్రాలను అందించారు. ఈసందర్భంగా బీజేపీ మండల పార్టీ ఉ పాధ్యక్షులు నారకట్ల ప్రతాప్‌యాదవ్ మాట్లాడుతూ మండలంలో అర్హులైన వారందరికి ఈ పథకం ద్వారా ఎమ్మెల్యే పాయలశంకర్ సహకారంతో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జైనథ్ గ్రామ కార్యదర్శి మూజీబ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ విఠల్, లబ్దిదారులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు తొలగించాలని ఫిర్యాదు

ఆదిలాబాద్ అర్బన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): అక్రమ కట్టడాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ రాజుకు టీఎంజేఏసీ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ గురువారం వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని రాణి సతీషి మందిరం పక్కన ఉన్న కాలనీలో మున్సిపల్ రోడ్డుని ఆక్రమించి భవనం కడుతున్న యజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డుమీద ఉన్న ఆక్రమ కట్టడాలను తొలగించి ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. దీనికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ పరిశీలించి విచారణ చేసి అక్రమ కట్టడాలను తొలగించాలని టీపీఓని ఆదేశించడం జరిగిందని తెలిపారు.

చెక్కు అందజేత

ఉట్నూర్ ఆగష్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడిహత్నూర్ కు చెందిన రాథోడ్ రామ్‌కుమార్ కు గురువారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి మంజూరు చేసిన సహాయ నిధి రూ.36,500 చెక్కును అందించారు. అదేవిధంగా చాందూరికి చెందిన దుర్వా మాధవ్‌కు రూ.5 వేల నగదు సహాయం అందించారు.

ఎమ్మెల్యే అంటే గౌరవంగా ఉండాలి

● ఉట్నూర్ బీజేపీ నాయకులు

ఉట్నూర్ ఆగష్టు 14 (ఆంధ్రజ్యోతి) ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ శాసన సభ్యుడికి గౌరవం , హుందా పెంచుకోవాలి కానీ ఇతర పార్టీల నాయకులను అగౌరవంగా మాట్లాడితే గౌరవం దక్కదని భారతీయ జనాతా పార్టీ జాతీయ నాయకులు అన్నారు. గుగ్లావత్ శ్రీ రామ్ నాయక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేరి రమేష్, ఉట్నూర్ మండల పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్,జిల్లా నాయకులు సీ పతి లింగాగౌడ్‌లు గురువారం ఉట్నూరు మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఖానాపూర్ శాసనసభ్యులు జన్నారం మండల కేంద్రంలో బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడిని శరీర ఆకృతిని విమర్శించడం సరికాదన్నారు. ఖానాపూర్ నియోజకవర్గం అబివృద్ధి కోసం రాథోడ్ రమేష్ వందలాది కోట్లు కేంద్రం నుంచి తెచ్చి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్లు వేయించారన్నారు. ఇప్పటికైనా రోడ్లకు మరమ్మతులు చేయించాలని సవాల్ విసిరారు. సమావేశంలో రాథోడ్ శేషారావు, కాల్వ రవి, కందూరి రమేష్, బొడ్డు కిరణ్, జాదవ్ ఉపేందర్, చింతల రమణ, కుటికల ఆశన్న, వైద్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సాయి పల్లకి ఊరేగింపు



మంగళహారతులతో సాయి పల్లకిలో పాల్గొన్న మహిళా భక్తులు

తలమడుగు , ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం సాయిబాబా మాలధారణ. భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా సాయి పల్లకి భాజ భజంత్రీలతో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా సద్గురువు సాయిబాబా దీక్ష గురు స్వాములు మాట్లాడుతూ మండల కేంద్రంలో దాదాపు 27 సంవత్సరాల నుంచి ఎందరో మంది భక్తులు సాయి దీక్ష చేపట్టి శ్రావణమాసంలో కొంతమంది 21 మరి కొంతమంది 11 రోజులు సాయి దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. ఒంటిపూట భోజనం ప్రతిరోజు మూడు సమయంలో పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మహారాష్ట్రలోని షిరిడి క్షేత్రానికి వెళ్లి దీక్ష విరిమింపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా శనివారం రోజున గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో గురు స్వాములు సత్యనారాయణ, సాయి, శ్రీకాంత్, సాయి, రవికాంత్ యాదవ్, సాయి, వెంకన్న సాయి, లచ్చన్న సాయి, గంగన్న సాయి తదితరులు పాల్గొన్నారబ

హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం

సిరికొండ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): సిరికొండ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో మండల కేంద్రంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపు మేరకు 29 రాష్ట్రాలలో ప్రతి ఇంటి మీద 15 ఆగష్టు జాతీయ జెండాని ఎగురవేయాలని ఆదేశాల అనుసారంగా బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని సోన్ పల్లి, పోన్న, సిరికొండ. సుంకిడి. రాయిగూడ తదితర గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి జాతీయ జెండాలను పంచడం జరిగింది. 15న జాతీయ జెండాని ప్రతి ఇంటిపై ఎగువేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరికొండ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బోయిన్ వాడ్ అమోల్, ఎక్స్ కోఆప్షన్ మెంబర్, కాగ్ని మాణిక్ రావు, బీజేవైఎం మండల అధ్యక్షులు నాందేవ్ గంగాధర్, ప్రహ్లాద్, రాములు, పరమేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదు

తలమడుగు , ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ మండలంలో ఒక ఇల్లు కూడా మంజూరు చేసి పూర్తి చేయలేదని మాజీ జెడ్పిటిసి కోక గణేష్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన పల్సి బి తాండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి బొల్లారం బాబన్నలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి ప్రాధానతలో బీదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చి పని అయిన 15 రోజుల్లోనే బిల్లు చెల్లించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు నాణ్యతతో పనులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాండాలో 12 ఇండ్ల పనులు నిర్మాణంలో ఉన్నాయన్నారు.

జెండా ఎగురవేసి జాతీయ ఐక్యతను చాటండి

తలమడుగు , ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంట జాతీయ జెండా ఎగరవేసి ఐక్యతను చాటాలని బిజెపి మండల అధ్యక్షుడు నక్క ధనంజయ్ కోరారు. గురువారం మండలంలోని దేవాపూర్ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్న వేళ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఇళ్లపై ఎగురవేయలని ర్యాలీ నిర్వహించారు. అలాగే ప్రతి ఇంటి ఇంటికి జాతీయ జెండాలను అందించారు. అనంతరం మండల కేంద్రంలో ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు దాతజీ కిరణ్, గిరిజన నాయకుడు భుజంగరావు మాజీ ఎంపీటీసీ శానం శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్, పూలవేణి గణేష్, పోరండ్ల రాములు, రేగుల మోహన్, సందీప్, దాతజీ శ్రీనివాస్, పోతుగంటి అశోక్, శాగంటి విష్ణు, ప్రవీణ్, దేవాపూర్ గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని వినతి

బోథ్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి):ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని కౌటాబి గ్రామానికి చెందిన యువకులు గురువారం డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ యూనివర్సిటీ లేకపోవడం వల్ల విద్యావంతులైన నిరుపేదలందరూ ఉన్నత విద్యకు నోచుకోలేకపోతున్నారన్నారు. హైదరాబాద్, వరంగల్ పట్టణాలకు వెళ్లి చదువుకోవడం సాధ్యపడక చదువులను అభ్యంతంగా ముగిస్తున్నారని వారు పేర్కొన్నారు. జిల్లాలో యువకులను ఉన్నత విద్యావంతులుగా ఎదిగేందుకు యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు రాజేందర్, ఎం. మణికంఠ, ఎం. అరవింద్ కుమార్, వెంకటేష్, పవన్‌లతో పాటు పోటీ పరీక్షల నిపుణుడు రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలని వినతి

జైనథ్, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): బోరజ్ మండలంలోని గిమ్మా గ్రామ పంచాయతీ పరిధిలోని హత్తిఘాట్ గ్రామ శివారులో గల భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌ను అడ్డుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బోరజ్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల వైస్ ఎంపీపీ ఎస్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ హత్తిఘాట్ శివారంలోని సర్వే నెంబర్ 41,41/2 అక్రమ రిజిస్ట్రేషన్ పై విచారణ పూర్తి స్థాయిలో జరిపి అది ప్రభుత్వ భూమి లేదా ప్రైవేట్ వ్యక్తి భూమా అనే దాన్ని దర్యాప్తు చేయాలని అన్నారు. గౌరిశంకర్ భూముల వివరాలను సేకరించి ప్రజలు మోసపోకుండా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని బోరజ్ మండల తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరికి అందజేశారు. ఈ కార్యక్రమంజైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి.వేణుగోపాల్‌యాదవ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఎం.ఊశన్న, డీసీసీబీ డైరెక్టర్ కె.పురుషోత్తం యాదవ్, ఎఎంసీ డైరెక్టర్ సతీష్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన పీఏసీఎస్ చైర్మన్

ఇంద్రవెల్లి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం పొడిగింపు కోసం కృషి చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు సహకార సంఘం చైర్మన్ డోంగ్రే మారుతి పటేల్ గురువారం ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల పదవీ కాలం మరో ఆరు నెలలు పొడిగించిన శుభ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు చోర్‌పై నిరసన

మావల, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి ఓటు చోరికి నిరసనగా జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్‌చౌక్‌లో కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. ఓటు చోరి చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించేలా రాహుల్ గాంధీ చేస్తున్నటువంటి పోరాటానికి సంఘీభావంగా బోరంచు శ్రీకాంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టి నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేష్, కో ఆప్షన్‌మెంబర్ రహీంఖాన్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు మారుస్కోల గౌతమ్, సీనియర్ నాయకులు వలిమెల నవీన్‌రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

18,19న స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్

ఉట్నూర్, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో మరియు 6,7,89వ తరగతులు మిగిలి ఉన్న మిగిలిపోయిన సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని గురుకులాల రీజినల్ కో-ఆర్డినేటర్ అగస్టియన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉట్నూర్‌లోని బాలికల గిరిజన గురుకులం జూనియర్ కళాశాలలో ఈ నెల 18న గిరిజన బాలికలకు, 19న ఉట్నూర్ లాల్‌టేకిడి గురుకుల పాఠశాల ఆవరణలో బాలురకు ఉదయం 10.30 నుంచి స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బుగుప్తా ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్‌కు తగిన ధృవపత్రాలతో, కులము, ఆదాయము, స్థానిక ధృవపత్రాలతో హాజరు కావాలన్నారు. సెట్ 2025లో సీటు పొందిన విద్యార్థిని విద్యార్థులకు బదిలీ అవకాశం కల్పిస్తామన్నారు. 6 నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లు కేవలం గిరిజన విద్యార్థులకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, ఐదవ తరగతి ప్రవేశాలలో ఓసీ, బీసీ, ఎస్టీల తగు ఖాళీలలో విద్యార్థులు లేనట్లయితే గిరిజన విద్యార్థులతో భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

కేటీఆర్‌ను కలిసిన కడెం నాయకులు

కడెం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : బీఆర్‌ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసంలో మాజీ మంత్రివర్యులు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కడం తాజా మాజీ వైస్ ఎంపీపీ కట్ట శ్యాంసుందర్, బీఆర్‌ఎస్ పార్టీ కడెం మండల మైనారిటీ నాయకులు ముబారక్ బీన్ మహమ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్థానిక ఎన్నికల్లో కష్టపడాలని కోరారన్నారు.

లైసెన్స్ సర్వేయర్ల రెండో విడత శిక్షణ

నిర్మల్ రూరల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : లైసెన్స్ సర్వేయర్ల రెండో విడత శిక్షణ శిబిరం ఈ నెల 18 నుండి ప్రారంభం అవుతుందని, మొత్తం 100 మంది లైసెన్స్ సర్వేయర్లకు దాదాపు 50 రోజులపాటు శిక్షణ ఉంటుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సర్వే అధికారి రాథోడ్ సుదర్శన్ గురువారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 18న ఉదయం 10:30 నిమిషాలకు కలెక్టర్ కార్యాలయ సముదాయం నందు హాజరు కావాలని తెలిపారు.

నిర్మల్‌లో ఎన్‌సీసీ విద్యార్థుల భారీ ర్యాలీ

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్‌లోని జుమ్మేరాత్ పేట్ హైస్కూల్ ఎన్‌సీసీ విభాగం విద్యార్థులు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నినాదాలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ముందస్తుగా ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో జే. ఆకారంలో విద్యార్థులు నిర్వహించిన మానవహారం అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లం రవిబాబు, ఎన్‌సీసీ ఆఫీసర్ ప్రసూయ, ఫిజికల్ డైరెక్టర్ విజయలక్ష్మి, కోఆర్డినేటర్లు ఎం. శ్రీనివాస్, వినోద్, శ్రీమంత్, మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, దత్తురాం, నాగలత, హేమలత, మంజుల, గంగాధర్, ఇర్ఫాన్, కమర్, రమణ తదితరులతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

సహకార సంఘాల పదవీ కాలం పొడగింపుపై హర్షం

దిలావర్‌పూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం డీసీసీబీ, పీఏసీఎస్‌ల పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించినట్లు దిలావర్‌పూర్ పీఏసీఎస్ పీవీ రమణారెడ్డి తెలిపారు. పదవీ కాలం పొడగింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అగ్రికల్చర్ కోఆపరేటివ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'ఓడిపోతామనే భయంతోనే స్థానిక ఎన్నికల నిర్వహణలో జాప్యం'

దిలావర్‌పూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా జాప్యం చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, నిర్మల్ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి రావుల రాంనాథ్ అన్నారు. గురువారం మండలంలోని న్యూ లోలంలో బీజేపీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందని, బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని సర్వేల ద్వారా తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నిర్వహణ పట్ల కాలయాపన చేస్తున్నారన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో రాజకీయ డ్రామా ఆడుతున్నారన్నారు. పల్లెల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను క్రమం తప్పకుండా విడుదల చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు అయిండ్ల నర్సారెడ్డి, మాజీ జడ్పీటీసీ తక్కల రమణారెడ్డి, ముత్యం రెడ్డి, మండల ఎన్నికల కన్వీనర్ వీరేష్ కుమార్, సీనియర్ నాయకులు శైలేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి ఉదిరిగి సాయి, డి. నర్సయ్య, మంద మల్లేష్, యు. రాజు, రాజు పటేల్, మాజీ ఎంపీటీసీ రమణ, ఉదయ్ గౌడ్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, శ్రీను, నల్ల నరేష్ రెడ్డి, గట్టు స్వామి, అంగోత్ టీకాజీ, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు

నిర్మల్, భైంసా డివిజన్‌లోని పలు పాఠశాలల్లో చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణతో అలరించారు. పండుగకు ముందే పాఠశాలల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. - నెట్‌వర్క్



లక్ష్మణచాంద కనకాపూర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక



సోన్‌లో కృష్ణుడు, గోపికల వేషధారణ



భైంసాలోని అల్ఫోర్స్ హైస్కూల్‌లో...



ముథోల్‌లో..



బాసర మండలం కిర్గుల్(బి) ప్రభుత్వ పాఠశాలలో





ముథోల్ పలు పాఠశాలల్లో వేషదారణలో చిన్నారులు



భైంసాలోని అల్ఫోర్స్ హైస్కూల్ గోపికల వేషధారణ

ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

కుంటాల, ఆగస్టు, 14 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలో గురువారం హర్‌ఘర్ తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుల నవీన్, నాయకులు రజనీకాంత్, బూత్ అధ్యక్షులు బబ్లు శీను, సాయిరాం, దత్తు, సోషల్ మీడియా కన్వీనర్ దిగంబర్ పటేల్, నవీన్ రెడ్డి, మచ్చ మనోహర్, సందీప్, రాందాస్, శంకర్ తదితరులు ఉన్నారు.

పెంబి : భారత ప్రధాని మోదీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బీజేపీ మండల అధ్యక్షులు ఐదు వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... భారత ప్రధాని మోదీ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంటే ఓర్వలేని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఢిల్లీ సభలో ప్రధాని మోదీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు, గిరిజన నాయకుడు రితేష్ రాథోడ్‌ను గుండు గాడు అంటూ వక్రీకరించి మాట్లాడడం మానుకోవాలన్నారు. జన్నారం మండల కేంద్రంలో 26 రోజులుగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో అటవీ అంక్షలు ఎత్తి వేయాలని నిరాహార దీక్షలు చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అటవీ ఆంక్షలు ఎత్తివేస్తే ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తానే ఎత్తి వేయించినట్టు చెప్పకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యేనే అటవీ ఆంక్షలు ఎత్తి వేయిస్తే మరి ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలుగా ఉన్న సమయంలో ఎందుకు అటవీ ఆంక్షలు తొలగించలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంగ నర్సయ్య, నాగరాజు, నగేష్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ నర్ర కృష్ణారెడ్డి, పుప్పాల రవి, మాజీ ఎంపీటీసీ రాంసింగ్, బాణావత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్ : మండలంలోని టాక్లీ గ్రామంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు పురస్కరించుకొని గురువారం హర్ ఘర్ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై తిరంగా జెండా ఎగురవేయాలని బీజేపీ భైంసా మండల అధ్యక్షురాలు సీరం సుష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాయినాథ్, ఉపాధ్యక్షులు పరమేశ్వర్, మహేందర్, బూత్ అధ్యక్షులు బాలాజీ పటేల్, సీనియర్ నాయకులు అశోక్, నాయకులు రాజేశ్వర్, సుధాకర్, సుభాష్, మాధవ్ రావు, అఖిల్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

కుభీర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విజయ్

కుభీర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : మేజర్ గ్రామపంచాయతీ కుభీర్ ఇంచార్జీ పంచాయతీ కార్యదర్శి విజయ్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని అంతర్ని గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్‌కు అధనంగా కుభీర్ గ్రామంచాయతీ ఇంచార్జీ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా విజయ్‌మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

పోలీసుల సమయాన్ని వృథా చేసిన వ్యక్తి అరెస్ట్

నిర్మల్ రూరల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : డయల్ 100ను దుర్వినియోగం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పట్టణంలోని మహాలక్ష్మి వాడకు చెందిన సిలికే నరేందర్ అనవసరంగా ఎలాంటి అత్యవసర పరిస్థితి లేకుండా పలుమార్లు డయల్ 100కి కాల్ చేసి విధుల్లో ఉన్న పోలీసుల విలువైన సమయాన్ని వృధా చేయడంతో పాటు ఇతర ఆపదలో ఉన్న పౌరుల కాల్స్‌కి అంతరాయం కలిగించాడని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు, టై, బెల్ట్‌ల పంపిణీ

ముథోల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆష్టా గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో గురువారం పట్టేపూర్ మోహన్ రెడ్డి విశ్రాంత ఉపాధ్యాయులు ఇచ్చి మాట మేరకు వారి కుమారుడు పి. సతీష్ రెడ్డి 250 మంది విద్యార్థిని విద్యార్థులకు రూ. 25 వేల రూపాయల విలువ చేసే ఐడీ కార్డులు, టై, బెల్ట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు గోపిడి రమణారెడ్డి, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, విశ్రాంత ఉపాధ్యాయులు రామచందర్, కండెల భరత్ కుమార్, శ్రావణ్ రెడ్డి, నవీన్, ఎడ్ల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



సద్భావన యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

రాజీవ్ సద్భావన యాత్రకు ఘన స్వాగతం

నిర్మల్ రూరల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు ఘన సుస్వాగతం పలికినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పట్టణంలోని మంచిర్యాల చౌరస్తా నుండి అంబేద్కర్ చౌక్ వరకు జరిగిన యాత్రలో రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలను, ఆయన హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. దేశ సంఘటితం కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీపై కొవ్వొత్తులతో నిరసన

జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు చోరీపై గురువారం నిరసన తెలిపారు. పట్టణంలోని స్థానిక మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ చౌక్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. దేశ ఎలక్షన్ కమిషనర్, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓటరు జాబితాలో దేశ వ్యాప్తంగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు.



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



అలుగు పారుతున్న బజార్హత్నూర్ చెరువు

చెరువుకు జలకళ

- నిండి కుండలా బజార్హత్నూర్ చెరువు
- ఆనందంలో అన్నదాతలు
- చివరి ఆయకట్టుకు నీరివ్వాలి: రైతులు

బజార్హత్నూర్,ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయి. వారంరోజుల ముందు వాగులకే సరిపోయిన నీరు ప్రస్తుతం చెరువు మొత్తానికి విస్తరించి అలుగు పారుతున్నాయి. ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. చెరువు కుడి, ఎడమ కాలువల్లో మొలచిన గడ్డి, చెట్ల పొదలను తొలగించి చివరి ఆయకట్టు రైతులకుకూడా సాగునీరు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా చెరువు కట్టపై పెరిగిన చెట్లను తొలగించి చెరువును బాగు చేయాలని కోరుతున్నారు.



నిండు కుండలా చెరువు

చాపకింద నీరులా కామెర్లు

- పిల్లల నుంచి పెద్దల వరకూ రోగులు
- అన్నిప్రాంతాల్లోనూ బాధితులు
- పసరు మందుల కోసం పరుగులు

భైంసా, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): పచ్చ కామెర్లు చాప కింద నీరులా వ్యాపిస్తోంది. వాతావరణంలో మార్పులు, సీజనల్ వ్యాధులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వీటికి తోడు తాజాగా పచ్చకామెర్ల బెడద తీవ్రమవుతోంది. వారం రోజులుగా వ్యాధి బారిన పడుతున్న బాధితుల సంఖ్య పెరుగుతోంది. అన్నీ ప్రాంతాల్లోనూ పచ్చకామెర్ల బాధితులు కనిపిస్తున్నారు. వ్యాధిపై అవగాహన లేకపోవడం సమస్య ప్రధానంగా మారింది. వర్షాలతో నీరు కలుషితంగా మారడంతో ఆ నీటిని తాగిన ప్రజలు పచ్చ కామెర్ల బారిన పడుతున్నట్లుగా తెలుస్తోంది. దీనికితోడు కలుషితమైన ఆహార పదార్థాలు తినడంతో వ్యాధి బారిన పడటానికి కారణాలుగా మారుతున్నాయని తెలుస్తోంది. బాధితులు వైద్యసేవల కోసం అల్లోపతి, ఆయుర్వేదిక్ మందులను కాకుండా పసరు మందుల వినియోగం పైనే మక్కువ చూపుతున్నారు. ఈ కారణంగానే భైంసాలోని బ్రహ్మణ్‌గల్లిలో ప్రతీ ఆది, గురువారాల్లో పచ్చకామెర్ల నివారణకు పెరుగన్నంతో కలిపి పసరు మందు మిశ్రమాన్ని అందించే కేంద్రానికి బాధితులు భారీగా తరలివస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల బాధితులతోపాటు పొరుగునున్న నిజామాబాద్, జగిత్యాల్ జిల్లాల ప్రాంతానికి చెందిన వారితో సరిహద్దు ప్రాంతాంలోని మహారాష్ట్రీయులు భైంసాలోని పసరు మందు పంపిణీ కేంద్రానికి అధికంగా తరలివస్తున్నారు.



పసరు మందు పంపిణీ కేంద్రానికి తరలివచ్చిన బాధితులు

నివారణ చర్యలు చేపడుతాం
డా.అకాష్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో

పచ్చకామెర్లపై అవగాహన కల్పించి నివారణ చర్యలు చేపడుతాం. ఇది ఎక్కువగా ఉన్న ప్రాంతాల సమాచారం అందితే అక్కడ సంబంధిత వ్యాధి వైద్యనిపుణుల ద్వారా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన అన్నిరకాల చికిత్సలు అందిస్తాం. ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలో కామెర్లు అంతగా లేదు.

గ్రామాల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాల అవగాహన

కుంటాల, ఆగస్టు14(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకూర్ గ్రామంలో గురువారం ఎస్ఆర్ఎఫ్ బృందాలు విపత్తుల సమయంలో చేపటాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాయి. విపత్తుల సమయంలో ఇతరులను రక్షించే విధానం, తమను తాము కాపాడుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా వరదలు, అగ్నిప్రమాదాలు, పిడుగుపాటు, రహదారి ప్రమాదాలు, భూకంపాలు, సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. వెంకూర్ గ్రామానికి ఆనుకోని వాగులో లోలెవల్ వంతెన ఉండడంతో వర్షాలు కురిసిన సమయంలో వంతెనపై నుంచి నీరు ఉప్పొంగి ప్రవహించిన సమయంలో నీటి ఉధృతి సమయంలో వాగులకు వెళ్లకూడదని ఆనుకోని సమయంలో ఎవరైనా చిక్కుకుంటే వారిని రక్షించే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వనజ, తహసీల్దార్ కమల్‌సింగ్, ఆర్ఐ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి అరుణ, అంగన్‌వాడీ కార్యకర్త రేఖ, టీంకమాండర్ అమర్ ప్రతాప్ సింగ్, ముఖ్య సభ్యులు నవీన్, సందీప్ సింగ్, గ్రామస్థులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం

తండాల్లో తీజ్ సందడి

బజార్హత్నూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చందు నాయక్ తండా, గోకొండ గులాబ్ తండా, లక్ష్మీనాయక్ తండా గ్రామాల్లో తీజ్ పండగ వాతావరణం ఉట్టిపడుతోంది. గిరిజన సంప్రదాయం ప్రకారం.. భక్తి గీతాలతో నిర్వహించే ఈ తీజ్ పండుగలో జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన యువకులు, ప్రజలు ఇళ్లకు చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా బుట్టల ఊరేగింపు, మొలకల తొలగింపు కార్యక్రమాన్ని శనివారం చేపట్టనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.



మొలకల బుట్టలు

ప్రతిభావంతుల వేదిక ఆర్జీయూకేటీ

- ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- ఓరెంటేషన్ ముగింపు కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్

బాసర, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): ప్రతిభావంతుల వేదిక ఆర్జీయూకేటీ అని వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ అన్నారు. ఆర్జీయూకేటీ బాసరలో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం నిర్వహించిన ఓరియెంటేషన్ విజయవంతంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్, ప్రత్యేక అతిథిగా ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీధరన్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధర్ మాట్లాడుతూ విద్యార్థులలో సానుకూల ఆలోచనలను పెంపొందించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను తార్కిక ఆలోచన, సరైన నిర్ణయాలతో అధిగమించగల సామర్థ్యం ప్రతి విద్యార్థిలో ఉందని నమ్మకం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతిభావంతుల సమూహం ఈ స్థాయికి రావడానికి మీరు చూపిన కృషి, నిబద్ధత భవిష్యత్తులో కూడా విజయాలకు దారి తీస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అని ఆయన పేర్కొన్నారు. ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీధరన్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులతో పోటీ పడి, కేవలం ప్రతిభ ఆధారంగా ఈ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులను అభినందించారు. ఆర్జీయూకేటీ అందిస్తున్న ప్రపంచ స్థాయి సౌకర్యాలను వినియోగించి, అదే ఉత్సాహం కృషితో తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రతిభను కాపాడుకోవడం, మేధస్సును పదును పెట్టుకోవడం కోసం కొన్నివిలువైన సూచనలు అందించారు. కార్యక్రమంలో అసోసియేటెడ్ డీన్ డాక్టర్ విఠల్, డాక్టర్ మహేష్, డాక్టర్ చంద్రశేఖర్, వివిధ విభాగాధిపతులు తమ విభాగాల విద్యా ప్రణాళికలు, పరిశోధనావకాశాలు, విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. విద్యార్థుల వసతి, భద్రత హాస్టల్ సౌకర్యాలు, క్రమ శిక్షణ అంశాలపై మార్గదర్శకత్వం వివరించారు. ఆధునిక లైబ్రరీ డిజిటల్ లెర్నింగ్ రిసోర్సులు, సదుపాయాలతో కూడిన హాస్టల్స్, అత్యాధునిక ప్రయోగశాలలు, రీసెర్చ సెంటర్లు నైపుణ్యాభివృద్ధి, కార్యక్రమాలు, క్రీడా మైదానాలు, ఫిట్‌నెస్ సెంటర్, ఆరోగ్య సదుపాయాలు ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ డాక్టర్‌రాజేశ్‌రెడ్డి, గజ్జెల శ్రీనివాస్, ఆధ్యాపకులు, సిబ్బంది, కొత్త విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



మాట్లాడుతున్న వీసీ




లక్కీ డ్రాను నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక

ఆదిలాబాద్, ఆగస్టు14 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రామాంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాల కోసం గురువారం విద్యార్థులను ఎంపిక చేశారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి హాజరయ్యారు. 2025- 26 విద్యా సంవత్సరానికి 1వ తరగతిలో ఒక ఎస్సీ విద్యార్థి ప్రవేశం కోసం లక్కీ డ్రాను నిర్వహించారు. ఈ డ్రాలో జైనథ్ మండల కేంద్రానికి చెందిన చిలుక నిదిజ్ఞ ఎంపికైనట్లు తెలిపారు. అదనంగా గడ్డం వేదాంష్, సంగర్ష్ సూర్యవంశీలను ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత సంక్షేమ శాఖాధికారి సునిత, ఈడీ మనోహర్, ఎఎ్ ఎడబ్ల్యుఓ నారాయణరెడ్డి, సిబ్బంది కె.విజయలక్ష్మి, సాయి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 27.8 • కనిష్ఠం 24.6
నిర్మల్ జిల్లా వార్తలు
8
శుక్రవారం 15 ఆగస్టు 2025



క్యాండిల్ ర్యాలీని విజయవంతం చేయండి

నిర్మల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం సాయంత్రం 6 గంటలకు క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం ఉంటుందని డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు అన్నారు. అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు, జిల్లా లైబ్రరీ చైర్మన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షులు నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే పట్టణంలోని డీసీసీ క్యాంప్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు తెలిపారు.

గొర్రెల పంపిణీపై విచారణ షురూ

నిర్మల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలో రెండు విడతలుగా అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంపై కరీంనగర్‌కు చెందిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ చేపట్టారు. గురువారం జిల్లా కేంద్రంలో గల జిల్లా పశు వైద్య, పశుసంవర్థక శాఖ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ విభాగానికి చెందిన అధికారుల బృందం 2017 నుండి 2023 వరకు జరిగిన రెండు విడతల గొర్రెల పంపిణీ రికార్డులను తనిఖీ చేశారు. ముఖ్యంగా లబ్ధిదారుల వివరాలతో పాటు గొర్రెల కొనుగోలు, బినామీల లాంటి అంశాలను విచారణ ఆధారంగా నివేదికను సర్కారుకు పంపనున్నారు.

హర్‌ఘర్ తిరంగా ర్యాలీ


ర్యాలీకి హాజరైన బీజేపీ శ్రేణులు

ఖానాపూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్‌లో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు జాతీయ జెండాలను చేత పట్టుకుని భారీ ర్యాలీని తీశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ... భారత పౌరులంతా జాతీయ జెండాలను గౌరవించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు మనోజ్‌లున్నారు.

నిఘా నీడలో జిల్లా


శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సిస్టంను పరిశీలిస్తున్న ఎస్పీ (ఫైల్)

- జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటు
- సీసీ కెమెరాలకు జియో ట్యాగింగ్
- కమాండ్ కంట్రోల్ స్టేషన్‌కు అనుసంధానం
- పోలీస్ స్టేషన్‌ల వారీగా ప్రతిరోజూ సీసీ టీవీల సమీక్ష
- స్థానికులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గల్లీల్లో సైతం

నిర్మల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా సీసీ కెమెరాల నిఘా పరిధిలోకి చేరిపోయింది. నిర్మల్‌తో పాటు భైంసా, ఖానాపూర్ పట్టణాలపై పోలీసులు పూర్తిస్థాయి నిఘా సారిస్తున్నారు. గత కొంత కాలం నుంచి ఎస్పీ జానకిషర్మిల ఆధ్వర్యంలో పోలీసుశాఖ పూర్తిస్థాయిలో టెక్నాలజీని వాడుకుంటూ పకడ్బందీ పోలీసింగ్‌ను కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం నేరాలను అలాగే నేరస్తులను పకడ్బందీగా గుర్తించేందుకు జిల్లాలో పోలీసు విభాగం అంబిస్ టెక్నాలజీని తెరపైకి తెచ్చిన సంగతి తెలిసిందే. ఈ టెక్నాలజీ ద్వారా ఐరీష్ విధానంలో లైవ్ స్కానర్‌లతో నేరస్తుల గుర్తింపు ప్రక్రియను చేపడుతున్నారు. అలాగే ఈ టెక్నాలజీని మరింతగా విస్తరించి పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎక్కడ ఏమి జరుగుతుందోననే అంశాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకే కాకుండా ఎక్కడ కూడా అసాంఘిక కార్యకలాపాలు గాని నేరాలు గాని రోడ్డు ప్రమాదాలు ఆ ప్రమాదాలకు కారకులైన వారిని గుర్తించడం లాంటి వ్యవహారాలను ఇక నుంచి సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించబోతున్నారు. దీని కోసం గాను ఎస్పీ ఆఫీస్‌లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను నిర్వహించేందుకు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే జిల్లాలోని అన్ని సీసీ కెమెరాలను పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తున్నారు. ఎస్పీ నేతృత్వంలో ప్రత్యేక బృందం సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమైన చోట్లను సైతం గుర్తిస్తున్నారు. దీని కోసం గాను స్వచ్ఛంద సంస్థలు, స్థానికుల సహకారం తీసుకుంటున్నారు.

జియో ట్యాగింగ్‌తో సీసీ కెమెరాల కంట్రోలింగ్

జిల్లా వ్యాప్తంగా పోలీసుల అనుమతితో ఏర్పాటు చేసిన దాదాపు పది వేలకు పైగా సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయనున్నారు. ఈ సీసీ టీవీ కెమెరాలకు జియో ట్యాగింగ్ సైతం ఏర్పాటు చేస్తున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న ప్రాంతంలో ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తుండడంతో సీసీ కెమెరాల దృశ్యాలు ఎక్కడి నుంచి కమాండ్ కంట్రోల్ స్టేషన్‌కు వస్తున్నాయోననే అంశం పోలీసులకు తెలిసిపోనుంది. దీంతో సంబంధిత పోలీస్ స్టేషన్‌ల సిబ్బందిని కమాండ్ కంట్రోల్ స్టేషన్ టీం అప్రమత్తం చేసి వెంటనే వారిని రంగంలోకి దింపనుంది. సీసీ కెమెరాల నిఘా అణువణువునా ఉన్న విషయం అందరికీ తెలిసిపోవడంతో నేరాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయే అవకాశాలుంటాయని పోలీస్ శాఖ భావిస్తోంది.

అన్ని ప్రాంతాలపై నజర్

నిర్మల్‌తో పాటు భైంసా, ఖానాపూర్ పట్టణాల్లోని ప్రధాన ప్రాంతాలపై సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టవంతం చేయనున్నారు. ప్రస్తుతం కొన్ని చోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయకపోతుండడంతో వాటన్నింటిని పునరుద్ధరించనున్నారు. సీసీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే పోలీసు శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే మూడు ప్రాంతాల్లోని ఆలయాలు, మసీదులు, బస్టాండ్‌లు, మార్కెట్ ప్రాంతాలు, పాఠశాలలపై సీసీ కెమెరాలతో నిఘాను విస్తృతం చేయనున్నారు. ఇప్పటికే చాలా చోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం కమాండ్ కంట్రోల్ స్టేషన్ పర్యవేక్షించబోతుండడంతో ప్రతీ అంశం పోలీసులకు తెలిసిపోనుంది.

ఆఫీస్ కార్యకలాపాల పైనా...

సీసీ కెమెరాల అనుసంధానంతో కమాండ్ కంట్రోల్ స్టేషన్ టీం ఇక నుంచి జిల్లాలో విధులు నిర్వహించే బ్లూకోర్ట్ సిబ్బంది, పెట్రోకార్ సిబ్బంది పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించనుంది. ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగితే కమాండ్ కంట్రోల్ స్టేషన్ ద్వారా వెంటనే వారికి సమాచారం అందుతుంది. అలాగే వారి విధుల నిర్వహణపై కూడా కమాండ్ కంట్రోల్ స్టేషన్ నుంచి సీసీ కెమెరాల ఆధారంగా పర్యవేక్షణ చేయనున్నారు. సీసీ కెమెరాల లైవ్ దృశ్యాలతో పోలీసు శాఖ ఇక నుంచి తన సిబ్బందిని అప్రమత్తం చేసి వారిని వెంటనే రంగంలోకి దింపేందుకు రిమోట్ కంట్రోల్ పద్ధతిలో కార్యాచరణ చేపట్టనుంది.

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

• ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. నేర నిరోధంలో సీసీ కెమెరాలు నయాశక్తిగా పని చేస్తాయి. సీసీ కెమెరాలు నేరాల నివారణకు ప్రధాన ఆయుధంగా ఉపయోగపడుతుంది. ప్రజల సహకారంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ వీధి, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. భవిష్యత్తులో కూడా సీసీ కెమెరాల నిఘాను కట్టుదిట్టం చేస్తాం.

ప్రాణం ఖరీదు.. రూ.8 లక్షల 50 వేలు?

• నాయకుల సమక్షంలో సెటిల్‌మెంట్?

సారంగాపూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రానికి చెందిన ఏనుగంటి సుధాకర్ (34) అనే యువకుడిపై గత నెల 26న కౌట్ల (బి) గ్రామానికి చెందిన ముగ్గురువ్యక్తులు దాడిచేయడంతో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. అయితే ఓ మహిళతో వివాహేతర సంబంధం విషయంలో సుధాకర్, కౌట్ల (బి) గ్రామానికి చెందిన ముగ్గురువ్యక్తులు దాడిచేయడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. కుటుంబసభ్యులు చికిత్సనిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించి ఆసుపత్రిలో పది రోజుల పాటు వైద్యులు చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ సుధాకర్ మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో కొందరు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని మృతుని కుటుంబసభ్యులతో ఒప్పందం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. రూ.8లక్షల 50వేలు ప్రాణానికి ఖరీదు కట్టారని ఒక్క ప్రాణానికి లక్షల రూపంలో ఖరీదు కట్టడంతో మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

టోల్‌ప్లాజాలో నేటి నుంచి ఏడాది ఫాస్ట్‌టాగ్ పాసుల అమలు

సోన్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని టోల్ ప్లాజాలలో ఏడాదికి మూడు వేల రూపాయలు చెల్లింపుతో ఇయర్లీ ఫాస్ట్‌టాగ్ పాస్ విధానం శుక్రవారం నుంచి ప్రారంభం కాబోతోంది. జిల్లాలోని గంజాల్‌టోల్ ప్లాజా, దిలావర్‌పూర్ వద్ద ఉన్న టోల్ ప్లాజాలలో ఈ వార్షిక పాస్ విధానం అమలు కానుంది. ఒకసారి మూడువేల రూపాయలు చెల్లించి పాస్ పొందినట్లయితే ఏడాది కాలం పాటు ఈ పాస్ అములులో ఉంటుందని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు తెలిపారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి


రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులను సముదాయిస్తున్న తహసీల్దార్

తానూర్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని భోసి గ్రామంలోని శిశుమందిర్ వద్ద ఉన్న వీరనారీ చాకలిఐలమ్మ విగ్రహాన్ని బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం స్థానికంగా కలకలం రేపింది. గుర్తు తెలియని దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడంతో భోసి గ్రామస్తులు గురువారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దుండగులను పట్టుకొని శిక్షించేదాకా రాస్తారోకో ఆపేది లేదని భీష్మించుకొని కూర్చుకున్నారు. విషయాన్ని తెలుసుకున్న తహసీల్దార్ మహేంద్రనాథ్, పోలీసు సిబ్బంది అక్కడకి చేరుకొని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే పట్టుకొని శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఐలమ్మ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, దుండగులను పట్టుకుంటామని తహసీల్దార్ గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించి రాస్తారోకో విరమించారు. రాస్తారోకో వలన గంటల పాటు వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. ఎస్సై షేక్ జుబేర్ భోసి డాగ్‌స్క్వాడ్ క్లూజ్‌టీంతో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. త్వరలో దుండగులను పట్టుకొని శిక్షిస్తామన్నారు. కాగా దుండగుల దాడిలో ఐలమ్మ విగ్రహం చేయి, ముక్కు ధ్వంసం అయ్యాయి. విషయాన్ని తెలుసుకున్న భైంసా ఏఎంసీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పెర కృష్ణ ఆధ్వర్యంలో ముధోల్ నియోజక వర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త కిరణ్ కొమ్రెవార్, సీనియర్ నాయకులు విలాస్ గాదేవార్, మాజీ సర్పంచ్ కాలేవార్ విఠల్‌లు నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసి, దుండగులను పట్టుకొని శిక్షించాలని తహసీల్దార్, పోలీసులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ధర్నా కార్యక్రమంలో భోసి గ్రామస్తులతో పాలు, మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పశువుల రవాణా అంతర్ రాష్ట్ర ముఠా పట్టివేత

• ఎస్పీ డా.జానకి షర్మిల


సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ షర్మిల

నిర్మల్‌టౌన్ / ముథోల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ముథోల్‌తో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో కొన్నినెలలుగా పశువులకు మత్తుఇంజక్షన్లు ఇస్తూ చోరీకి పాల్పడుతూ వాటిని వధిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠాను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం నాందేడ్‌కి చెందిన సయ్యద్ సోహెల్ ముఠా నాయకుడిగా వ్యవహరిస్తున్నాడు. ఇతను దాదా పు 40 మందిని ఏర్పాటు చేసుకొని ఇన్నోవా, బొలెరో వాహనాలలో పశువుల అక్రమ రవాణాకి అనుకూలంగా వెనుక సీట్లను తీసివేయడానికి నాందేడ్‌లో పెద్దగ్యారేజ్ ఏర్పాటు చేసుకున్నాడు. వీళ్లందరూ కూడా ఒక ముఠాగా ఏర్పడి గోవులకు, ఎద్దులకు మత్తు ఇంజక్షన్లు ఇచ్చి వాటిని చోరీ చేసి, వధించి మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాంసాన్ని విక్రయించేవారు. మత్తు ఇంజక్షన్లు భైంసాకు చెందిన ఖలీద్ వీరికి సప్లై చేసేవాడు. ఒకరోజు ఈ ముఠా గోవులను చోరీ చేసేందుకు ఒక వాహనంలో ముథోల్‌కు వచ్చి మూడుపశువులను సైతం ఎత్తుకెళ్లారు. దీన్ని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి, ఒకరిని పట్టుకుని ఇదివరకే రిమాండ్‌కు తరలించారు. ఇంకా మిగతా నిందితులను త్వరగా పట్టుకోవాలనే లక్ష్యంతో ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు ఏఎస్పీ భైంసా అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. దీనిలో ఈ బృందంలో సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. నిర్మల్ పోలీసులు తమ కోసం వెతుకుతున్నారని తెలియగానే ఈ ముఠా బృందం రెండు కార్లలో అజ్మీర్‌కు పరారీ అయింది. ఈ బృందం మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి, రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా వద్ద ఏడుగురు నిందితులను పట్టుకోగా ఇక్కడి ప్రాంతంలో మరో ఇద్దరిని పట్టుకున్నారు. అంతకుముందు మరొక్క నిందితుడిని పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. మొత్తం పది మంది నిందితులను అలాగే ఈ నిందితులను పట్టుకోవడంలో నిర్మల్ ఏఎస్పీ రాజేష్ ముఖ్య ప్రాత వహించారు. రాజస్థాన్ పోలీసుల సహాయంతో వారిని అజ్మీర్‌లో పట్టుకొని తీసుకొని నిర్మల్ జిల్లాకు తెచ్చారు. భైంసాకు చెందిన షేక్ ఉమెర్ ఈ ముఠాకు ప్రధానంగా సహకరిస్తున్నట్లు గుర్తించారు. అతనిని, ఖలీద్‌ను కూడా భైంసాలో అరెస్ట్ చేశారు. నాందేడ్‌కు చెందిన రాజు, భైంసాకు చెందిన తయూబ్ పరారీలో ఉండగా మిగిలిన నిందితులను అందరినీ అరెస్ట్ చేశారు. నిందితులు సయ్యద్ సోహెల్, షేక్ జమీర్, షేక్ ముర్తుజా, మొహమ్మద్ నసీర్ సయ్యద్ అక్రం, సయ్యద్ షోయబ్, సయ్యద్ ఫైజాన్, షేక్ ఉమెర్, ఖలీద్, భైంసా నిందితుల నుంచి మహీంద్రా, డి జైర్ కారు - మొత్తం 8 మొబైల్ ఫోన్లతో పాటు రూ. 39,280 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చట్ట వ్యతిరే చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కేసును ఛేదించిన పోలీసులను ఎస్పీ అభినందించారు.

సైబర్‌నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి : ఎస్పీ


టీషర్ట్‌లను అందజేస్తున్న జిల్లా ఎస్పీ

నిర్మల్ రూరల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతీ పోలీస్‌స్టేషన్‌లోని సైబర్ వారియర్స్‌కు టీషర్ట్‌లను అందజేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల తెలిపా రు. ఈ టీషర్ట్‌లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ నుంచి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో పోలీసు వ్యవస్థలో ప్రతీ పోలీస్‌స్టేషన్‌లో ఒక ప్రత్యేక సైబర్ వారియర్‌ను నియమించి, ఆయా పరిధిలో జరుగుతున్న సైబర్‌నేరాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఇంటర్నెట్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఈ-కామర్స్, ఫోన్‌కాల్స్ ద్వారా జరుగుతున్న మోసాలను నివారించేందుకు ప్రజలలో అవగాహన పెం పొందించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సైబర్ వారియర్స్ ఫిర్యాదులు వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి నిందితులను గుర్తించి చర్యలు చేపట్టాలని సైబర్ క్రైమ్‌కు సంబంధించిన తాజా పద్ధతులు, సాంకేతికతలను నిరంతరం నేర్చుకుంటూ ప్రజల రక్షణకు కట్టుబడి ఉండాలని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, సైబర్ క్రైమ్ సీఐ ఎల్‌వీ. రమణారావు పాల్గొన్నారు.

భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

• జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


ప్రాజెక్టు వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్

కడెం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కడెం ప్రాజెక్టును కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రాజెక్టు అధికారులు భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టు నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరం మేరకు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలాలని సూచించారు. ప్రాజెక్టు పూర్తి నీటి మట్టం, ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు, ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న నీరు, దిగువకు వదులుతున్న నీటి వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గేట్లను ఎత్తవలసిన పరిస్థితి ఏర్పడినట్లయితే ప్రాజెక్టు దిగువన ఉన్న అన్ని గ్రామాలను అప్రమత్తం చేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో భారీవర్షాలపై ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. గేట్లను ఎత్తే ముందు ప్రజలకు తెలిసేలా సైరన్ మోగించాలని సూచించారు. తప్పకుండా పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ప్రాజెక్టు సమీపంలోకి ప్రజలను, చేపలు పట్టే వారిని, రైతులను, పశువుల కాపరులను, సందర్శకులను అనుమతించవద్దని అన్నారు. రాత్రి, పగలు అన్ని వేళలా అధికారులు, సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా ప్రాజెక్టు వద్ద ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో అలుగులు పారే ప్రదేశాలలో పోలీసు సిబ్బంది గస్తీ కాయాలన్నారు. అనంతరం ప్రాజెక్టు పవర్ హౌస్‌లో ఏర్పాటు చేసిన స్క్రీన్‌లో ప్రాజెక్టుపై అమర్చిన కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా గమనించారు. ప్రతిక్షణం ఈ కెమెరాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. సందర్శనలో జిల్లా ఎస్పీ జానకి షర్మి, ఏఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసీల్దార్ ప్రభాకర్, డీఎఫ్‌వో నాగిని భాను, ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ విఠల్, డీఈఈలు నవీన్, వీరన్న, కే. గణేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'ప్రధానిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు'


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ కడెం మండల అధ్యక్షుడు

కడెం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కడెం మండల బీజేపీ నాయకులతో కలిసి బీజేపీ మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు.. భారత ప్రధాని మోదీ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంటే ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఢిల్లీ సభలో ప్రధాని మోదీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు, గిరిజన నాయకులు రితేష్ రాథోడ్‌ను గుండు గాడు అంటూ వక్రీకరించి మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. జన్నారం మండల కేంద్రంలో 26 రోజులుగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో అటవీ ఆంక్షలు ఎత్తివేయాలని నిరాహారదీక్షలు చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అటవీఆంక్షలు ఎత్తివేస్తే ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తానే ఎత్తి వేయించినట్లు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యేనే అటవీ ఆంక్షలు ఎత్తివేయిస్తే మరి ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలుగా ఉన్న సమయంలో ఎందుకు అటవీ ఆంక్షలు తొలగించలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధర్మాజీ కిష్టయ్య, మోహన్ నాయక్, గట్ల కార్తీక్, ముల్కీ కృష్ణ, తిరుమలయ్య, శ్రీరామ్, నల్గొండ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమాచార కమిషనర్‌ను కలిసిన వికాస సమితి సభ్యులు

నిర్మల్‌రూరల్, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సమాచార కమిషనర్‌కు జిల్లాలో సమాచార హక్కు చట్టం 2005 మానిటరింగ్ కమిటీలో వికాస సమితి సభ్యులకు అవకాశం కల్పించాలని వినతి పత్రం ఇచ్చినట్లు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్ర మాద కృష్ణారెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ కూన గంగాధర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార హక్కు వికాస సమితి సభ్యులు ఎల్.ఆనంద్, సయ్యద్ కలీం, కే. శ్రీనివాస్, ఎండీ రాజి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి


పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో, తహసీల్దార్

కుంటాల, ఆగస్టు, 14 : (ఆంధ్రజ్యోతి) : ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ఎంపీడీవో వనజ, తహసీల్దార్ కమల్ సింగ్‌లు అన్నారు. గురువారం కుంటాల మండలంలోని పెంచికల్‌పాడ్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇది వరకు ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్దిదారుల వద్దకు వెళ్లి త్వరితగతిన నిర్మాణం పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి నిరుపేదలకు ఇండ్లు నిర్మించాలనే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.

జాతీయ సమైక్యతను పెంచేది ఎన్‌సీసీ

• కల్నల్ విక్రమ్ ప్రతాప్ సింగ్


స్వాగతం పలుకుతున్న దృశ్యం

నర్సాపూర్(జి), ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానం గురువారం ఉదయం విద్యార్థుల క్రమశిక్షణతో కళకళలాడింది. 32వ తెలంగాణ బెటాలియన్ ఆదిలాబాద్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ విక్రమ్ ప్రతాప్ సింగ్ పాటశాల ఎన్‌సీసీ బృందాన్ని సందర్శించి, భవిష్యత్ దేశ పౌరులకు స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్‌సీసీ కేవలం యూనిఫాం వేసుకుని పరేడ్ చేసే ఒక సంస్థ కాదని, అది దేశ సమైక్యత, సమగ్రత, భద్రతకు పునాది వేసే గొప్ప వేదిక అని అన్నారు. మీరు ఈ దేశ భవిష్యత్, మీలో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఎన్‌సీసీ ఒక అద్భుతమైన అవకాశం అని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. చిన్న వయసు నుంచే దేశ సేవలో భాగం కావాలనే స్ఫూర్తిని ఎన్‌సీసీ కలిగిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. క్యాడెట్స్ నిర్వహించిన పరేడ్‌ను చూసి కల్నల్ విక్రమ్ ప్రతాప్ సింగ్ ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. వారి క్రమశిక్షణ, సమయపాలన, సమన్వయం పట్ల ఆయన ప్రశంసలు కురిపించారు. ఇలాంటి అంకితభావం ఉన్న యువతను చూస్తే దేశ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని నమ్మకం కలుగుతోంది అని అన్నారు. ఆయన తమ అనుభవాలను పంచుకుంటూ ఎన్‌సీసీ ద్వారా పొందిన శిక్షణ జీవితంలో ఎదురయ్యే ఏ కష్టాన్నైనా ధైర్యంగా ఎదుర్కొనేలా సిద్ధం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. పురుషోత్తం, ఎన్‌సీసీ అధికారి ఎన్. సాయినాథ్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం కల్నల్ విక్రమ్ ప్రతాప్ సింగ్‌కు కృతజ్ఞతలు తెలియజేసింది. ఎన్‌సీసీ క్యాడెట్స్ కూడా తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కల్నల్ విక్రమ్ ప్రతాప్ సింగ్ విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగి, వారికి భవిష్యత్తులో మంచి విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భన విద్యార్థులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.